శ్రీవారి సేవలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

విశాలాంధ్ర - తిరుమల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు ఈవో ఎవి.ధర్మారెడ్డి స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు ఆయనకు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చీఫ్ జస్టిస్ కు పండితులు వేద ఆశీర్వాదం చేశారు.అనంతరం ఈవో ధీరజ్ సింగ్ ఠాకూర్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్ర పటం, నమామి గోవిందం కిట్, అగరుబత్తీలు, డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారుచేసిన దేవతా మూర్తి ఫోటోలను అందజేశారు. శ్రీ మలయప్ప స్వామి డోలోత్సవం జరిగే ఐనా మహల్‌ను కూడా సీజే సందర్శించారు. అద్దాల మండపం చారిత్రక విశిష్టత గురించి ఈవో ఆయనకు వివరించారు. అనంతరం అంజనాద్రి ఆకాశగంగలో వెలసినశ్రీఅంజనాదేవి-శ్రీబాలాంజనేయస్వామి ఆలయాన్ని టీటీడీ ఈవోతో కలిసి సీజే సందర్శించారు.

సుప్రీంకోర్టుజడ్జి, హైకోర్టు సిజెలను కలసిన టీటీడీ చైర్మన్ భూమన: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గావై, ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పద్మావతి అతిథి గృహం వద్ద జస్టిస్ గావై కి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అంతకు ముందు జస్టిస్‌ధీరజ్ సింగ్ ఠాకూర్ కు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

తప్పులు లేని ఓటర్లు జాబితా రూపొందించండి

విశాలాంధ్ర - పాలసముద్రం : ఒత్తిళ్లకు లొంగకుండా తప్పులు లేని ఓటర్లు జాబితాను రూపొందించాలని ఓటర్లు ప్రత్యేక అధికారి హబీబ్ భాషా పేర్కొన్నారు . శనివారం మండలంలోని స్థానిక పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్రత్యేక అధికారి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఆధారాలు లేకుండా వేటిని తొలగించరాదని బీఎల్ వోలకు ఆదేశించారు. డబుల్ ఓటర్లు విషయంలో రాతపూర్వకంగా అంగీకారం తీసుకొని తొలగించాలని సూచించారు. ఓటర్లు జాబితాను తీసుకొని ఆయనే వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దారు బాబు, విఆర్వోలు, బీఎల్ వోలు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుతోనే మహిళలకు సాధికారత: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో టిడిపి గెలుపుతోనే మహిళలకు సాధికారత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మినీ మానిఫెస్టోలోభవిష్యత్తుకి గ్యారంటీ పేరుతో ఇచ్చిన హామీలలో భాగంగా గూడూరు రెండవ పట్టణంలోని గాంధీనగర్ లో స్థానిక నాయకులు ఏసుపాక పెంచలయ్య, శ్రీపాదం ఉదయ్, బట్టేపాటి కృష్ణయ్య, రావూరు సురేంద్ర, కేవీ. నాయుడు ఏర్పాటు చేసిన మహాశక్తి - రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దివిపాలెంఈ పంచాయతీలో టీడీపీ హయాంలో సుమారు 9 కోట్ల 52 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. రూ. 2 కోట్ల 25 లక్షలతో 35 సీసీ రోడ్లు వేశామన్నారు.ఈ ప్రభుత్వం హయాంలో పంచాయతిలో ఎక్కడైనా అభివృద్ధి పనులు చేశారో లేదో ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రత్యేకంగా మహాశక్తి కార్యక్రమంతో మహిళలకు వరాలు ప్రకటించారన్నారు.మహిళలకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం క్రింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలను అందిస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడుని గెలిపించుకుంటేనే మహిళలకు సాధికారత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి నాయకులు మట్టం శ్రావణి రెడ్డి, దాసరి శైలజ, గుండాల శ్రీదేవి, శ్రీపతి నరసమ్మ, నిమ్మల సరస్వతమ్మ, నెల్లటూరు సుప్రజ, సుమతి, తాటిపర్తి రేవతి, మల్లి శ్యామల, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య,తాతపూడి ఇశ్రాయేలు కుమార్, వాటంబేటి శివకుమార్, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట సిడబ్ల్యుసి గోడౌన్‌కు చేరుకున్న వివిపాట్స్

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట సిడబ్ల్యుసి గోడౌన్‌లలో పోలింగ్ ప్రక్రియలో ఉపయోగించే వివి పాట్స్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డి కే బాలాజీ భద్రపరిచారు. శనివారం బెంగళూరు నుండి 5 లారీ కంటైనర్లలో 6450 వి వి పాట్స్ రెవెన్యూ సెక్యూరిటీ తో బెంగళూరు బెల్ కంపెనీ నుండి ఇక్కడకు వచ్చాయని ఇంఛార్జి కలెక్టర్ డి.కే.బాలాజీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇవి పోలీస్ పహారా, సిసి కెమరా నిఘాలో వుంటాయని తెలిపారు. అనంతరం డి ఆర్ ఓ కోదండరామి రెడ్డి మీడియా ప్రతినిధులకు వివరిస్తూ నూతన జిల్లా ఏర్పడ్డ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరచడానికి గోడౌన్లను గుర్తించాలని ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు రేణిగుంట పాత ఎయిర్పోర్ట్ వద్ద గల సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను పరిశీలించడం జరిగిందని, ఇందుకోసం ఆర్ అండ్ బి ఫిట్నెస్ సర్టిఫికెట్, ఫైర్ భద్రత వంటివి ఏర్పాటు చేశామని అన్నారు. రాబోవు ఎన్నికల నిమిత్తం ఓటింగ్ యంత్రాలు నిల్వ చేయనున్నామని అన్నారు. అందుకు సంబంధించి నేడు వివి పాట్లు 6450 రావడం జరిగిందని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వచ్చిన లారీల కంటైనర్ల సీల్లు ఓపెన్ చేసి మొదటసారి కావడంతో గోదాములో పూజలు నిర్వహించి సీలు వేయడం జరిగిందని అన్నారు. పూర్తి పోలీస్ నిఘా , సి సి కెమెరాల పర్యవేక్షణ 24/7 వుంటుందని తెలిపారు. ఇకపై రానున్న ఈ వివిఎం లు జిల్లాకు సంబంధించి ఇక్కడే భద్రపరచడం జరుగుతుందని వివరించారు. బెల్ కంపెనీ నుండి బెంగళూరు నుండి పోలీస్ భద్రతతో డిటిలు అన్వర్ బాషా, మోహన్ రెడ్డి, మోహన్, తదితరులు తీసుకురాగా గోదాముల వద్ద శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, రేణిగుంట తహసిల్దార్ ఉదయ్‌సంతోష్ , విజయ భాస్కర్ , రెవెన్యూ అధికారులు, సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులు వైఎస్‌ఆర్‌సిపిచంద్రరెడ్డి,తెలుగుదేశంనరసింహాయాదవ్‌లసమక్షంలోజాగ్రత్తగాభద్రపరిచారు.

ప్రహరీ గోడ కూల్చివేతదారులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చంద్రగిరి: మా ఇంటి ప్రహరీ గోడ కూల్చివేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని శేషాపురం ఎండబ్ల్యా గ్రామానికి చెందిన ఇరువలపాటి పద్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శేషాపురం గ్రామ లెక్క దాకల సర్వే నంబర్ 165 లోని మా ఇంటి ప్రహరీ గోడను ఉద్దేశపూర్వకంగా మా గ్రామస్తులైన ఎం. వెంకట ముని,ఎం.యువరాజు, ఎన్, ధనంజయ, ఎన్. దినేష్, ఎన్. మునిశేఖర్, ఎమ్.మునీంద్ర, ఎం. హైమావతి, రాజయ్య వారి బంధువులు అయిన తిరుమల కుప్పం గ్రామానికి చెందిన ఎన్.శివ, ఎన్.లావణ్య ఎం.మనోజ్, మునోదు అనువారు మాపై మూకుమ్మడిగా దాడి చేసి అడ్డుగా వచ్చిన నన్ను నా భర్త వెంకటస్వామి, కోడలు జైపూర్ణులను కర్రలతో కొట్టి దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసి మా గోడను కూల్చివేసి నష్టపరిచారు అన్నారు. గడ్డపార ఎలక్ట్రికల్ కటింగ్ మిషన్లతో మా గోడను పగులు కొట్టి ఆస్తి నష్టపరిచిన వారిపై తగు చర్యలు తీసుకొని సహాయం చేయాలని శనివారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసారు. మా స్థలానికి వారికి ఎలాంటి సంబంధం లేదని వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఇది చాలా దుర్మార్గమన్నారు.

ముక్కంటి ఆలయంలో దళారుల రాజ్యం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో దళారులు రాజ్యమేలుతున్నారు. శీఘ్ర, అంతరాలయ దర్శనం పేరుతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఉచిత సేవల ముసుగులో ఆలయ పీఆర్వో కార్యాలయంలో తిష్ట వేసి కొందరు దందాలకు పాల్పడుతున్నారు. ఈ ఉచిత సేవలకులకు ధర్మకర్తల మండలి సభ్యులు కొందరు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తున్నారనే ఆరోపణ బలంగా ఉంది. దళారుల దందా కారణంగా ఆలయానికి భారీగా నష్టం వాటిల్లడంతో పాటు... చెడ్డ పేరు కూడా మూటకట్టుకోవాల్సి వస్తోంది. ఈ విషయం ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది.శ్రీకాళహస్తీశ్వర ఆలయం రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు ఖ్యాతి గాంచిన విషయం తెలిసిందే. ఈ పూజల కోసం దేశ, విదేశాలకు చెందిన భక్తులు నిత్యం వేలాదిగా వస్తుంటారు. ఇక జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకోవడం కోసం కూడా వేలాది మంది వస్తుంటారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల్లో సగం మందికి పైగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వస్తుంటారు. ఇటీవల కాలంలో సగటున రోజుకు 30వేల మంది వరకు ముక్కంటి ఆలయానికి వస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను కొంతమంది దళారులు శీఘ్ర, అంతరాలయ దర్శనం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. శీఘ్ర దర్శనం కోసం ఆలయం వారు రూ.200 టికెట్టు ఖరారు చేశారు. అయితే దళారులు ఈ టికెట్టు కొనుగోలు చేయకుండా భక్తులను అడ్డదారిలో దర్శనానికి తీసుకెళతారు. అలా తీసుకెళ్లినందుకు రూ.500 నుంచి రూ.1,000 వరకు భక్తుల వద్ద గుంజుతారు. ఇక అంతరాలయ దర్శనం పేరుతో రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారు. సామాన్య భక్తులకు వివిధ ఆంక్షలు విధించే ఆలయ అధికారులు... దళారుల విషయంలో మాత్రం ఏ నిబంధన విధించడం లేదు. దళారులు వచ్చిన వెంటనే వారికి స్వాగతం పలుకుతూ దర్శనానికి అనుమతిస్తున్నారు. కొంతమంది దళారులు వాహనాల పార్కింగ్ ప్రదేశం నుంచే భక్తులతో దర్శనానికి ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. అంతరాలయ దర్శనానికి రూ.1,500 అవుతుందని... తమకు రూ.1,000 ఇస్తే అంతరాలయం దర్శనం చేయిస్తామని ఈ దళారులు చెబుతున్నారు. దళారుల మాటలు నమ్మి వారు చెప్పినట్లు డబ్బు ఇచ్చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో ఓ దళారి భక్తులతో ఒప్పందం కుదుర్చుకునే వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

ఉపాధి కేంద్రంగా పీఆర్వో కార్యాలయం: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పీఆర్వో కార్యాలయం కొందరికి ఉపాధి కేంద్రంగా మారింది. గతంలో పీఆర్వో కార్యాలయంలో ఇద్దరు లేదా ముగ్గురు సిబ్బంది ఉండేవారు. అయితే ప్రస్తుతం ఇక్కడ పది మందికి పైగా ఉంటున్నారు. వీరందరూ ఉచిత సేవలు పేరుతో ఇక్కడ తిష్ట వేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు చాలా మంది సమాచారం కోసం పీఆర్వో కార్యాలయాన్ని ఆశ్రయిస్తారు. ఇలాంటి వారికి దర్శనాలు చేయిస్తామని ఈ ఉచిత సేవకులు తీసుకెళ్తారు. దర్శనం చేయించినందుకు వీరు రూ.500 నుంచి రూ.1,000 వరకు వసూలు చేస్తారు. ఇక్కడ పని చేసే ఉచిత సేవకుల్లో

'ఉచిత సేవలు' పేరుతో దందా
పట్టించుకోని అధికారులు

అత్యధికులు రాజకీయ సిఫారసుతో వచ్చిన వారే. వీరి ఆదాయం రోజుకు సగటున రూ.5వేలు నుంచి రూ.10వేలు వరకు ఉంటుందని అంచనా. ఇక ధర్మకర్తల మండలి ఛాంబరు వద్ద పది మందికి పైగా ఉచిత సేవకులు ఉన్నారు. ఒక్కో సభ్యుని వద్ద కొందరు ఉంటున్నారు. వీరు కూడా దర్శనాల పేరుతో భక్తుల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. దర్శనాల విషయంలో ఆలయంలో పర్మినెంటు ఉద్యోగులు కన్నా దళారులు, ఉచిత సేవకులదే పెత్తనం చెల్లుబాటు అవుతోంది. దళారులు దర్శనానికి వస్తున్నారంటే గేట్లు చకచకా తెరుచుకుంటాయి. దీనిని బట్టి వీరి పెత్తనం ఆలయంలో ఎలా ఉందో అర్థమవుతుంది.

రాహు-కేతు పూజల్లో...: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రూ.500, రూ.750, రూ.1,500, రూ.2,500, రూ.5వేలు టికెట్లతో ఇలా ఐదు రకాల రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహిస్తారు. ఈ ఐదు రకాలకు సబంధించి రోజుకు సగటున 4వేలు వరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు జరుగు తాయి. వారాంతాల్లో 5వేలకు పైగా ఈ పూజలు జరుగుతాయి. రాహు-కేతు పూజలు చేసుకునే భక్తుల నుంచి దక్షిణ వసూలు చేయకూడదనే నిబంధన ఉంది. అయితే ఈ ఐదు రకాల మండపాల్లో కూడా భక్తుల నుంచి దక్షిణ వసూలు చేస్తున్నారు. దక్షిణ ఇవ్వకపోతే దోషం పోదని చెబుతుండటంతో భక్తులు వారు చెప్పినట్లు సమర్పిస్తున్నారు. రాహు-కేతు మండపాల్లో ఒక్కో మండపంలో ఒక్కో భక్తుని వద్ద రూ.101 నుంచి రూ.501 వరకు దక్షిణ తీసుకుంటున్నారు. ఇక గురుదక్షిణామూర్తి, మృత్యుం జయ స్వామి వద్ద ఆశీర్వచనం ఇచ్చేటపుడు కనీసం రూ.500 వసూలు చేస్తున్నారు. దర్శనానికి, రాహు-కేతు మండపాలు, ఆశీర్వచనం, అంతరాలయ దర్శనం కోసం దళారులు బహిరంగంగా వసూలు చేస్తున్నప్పటికీ ఆలయ అధికారులు కానీ... ధర్మకర్తల మండలి సభ్యులు కానీ నోరు మెదపక పోవడం వెనుక ఆంతర్యమేమిటో ముక్కంటికే ఎరుక.

నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థిలోకం ఉద్యమించాలి

విశాలాంధ్ర - గూడూరు : నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి శశి కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలో శనివారం ఏఐఎస్‌ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్‌ఎఫ్‌నిరంతరం ఉద్యమిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానా లను తిప్పి కొట్టడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పైన ఏఐఎస్‌ఎఫ్ చేస్తున్నటువంటి పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థు లకు చిన్న వయసు నుండే మతోన్మాద భావజాలం మెదడులోకి ఎక్కించి ఈ దేశాన్ని మతోన్మాదం వైపు నడి పించడం కోసం చిలక పంచాంగం, జ్యోతిష్యం అంశాలను విద్యా విధానం లోకి తీసుకువచ్చి నూతన జాతీ య విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిని విద్యా ర్థులుగా తిప్పి కొట్టి నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఏఐఎస్‌ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న టువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని, రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యల పైన పట్టించుకోని ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. మెడికల్ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను అమ్ముకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 107, 108 జీవోలను రద్దు చేసేంత వరకు పోరాటాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయం పైన పోరాటాలు నిర్వహించి 100 శాతం మెడికల్ సీట్లను కన్వీనర్ కోటాలనే భర్తీ చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ పట్టణ నాయకులూ హేమంత్, చితన్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి-నా దేశం

విశాలాంధ్ర -బాలాయపల్లి : ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నా భూమి-నా దేశం నేల తల్లికి నమస్కారం. వీరులకు వందనము కార్యక్రమాలు మండలంలోని జయంపు గ్రామం లో గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. శనివారం నాడు జయంపు లో శిలా ఫలకాల వద్ద పుట్టినఊరి గొప్పతనాన్ని,నేలతల్లి గొప్పతనాన్ని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు రాఘవ రెడ్డి,ఏపీవో మృత్యుంజయ ,ఈసీ కరుణాకర్ రెడ్డి, ఈవోపీఆర్డి మోహన్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం కూలీలు, సచివాలయం సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి శనివారం తిరుపతి జిల్లా పాకాల మండలం పార్వేటీపల్లెకు చెందిన వి. కుమారస్వామి, కుటుంబ సభ్యులతో కలిసి వి.కౌశల్ కుమార్ పేరున రూ.1,0,0,116 అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు వీరికి ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.

నిమ్మరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర -బాలాయపల్లి : నిమ్మరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ వంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మ రైతులకు ఎకరాకు సంవత్సరానికి లక్ష రూపాయిలు ఖర్చు అవుతుందని కానీ రైతుకు 50000కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్య వంతులుగా వుండాలి

-వైద్య శిబిరాల నిర్వహణను పర్యవేక్షించిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: అందరూ బాగుండాలి... ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి.. అందులో నేనూ ఉండాలి అన్న లక్ష్యంతో చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ కుటుంబం చల్లగా ఉండాలంటూ నిండు మనస్సుతో దీవెనలు అందిస్తు న్నారు.తిరుపతి రూరల్ మండలం పరిధిలోని రఘునాథ రిజార్ట్స్, అవిలాల, గాంధీపురం, చెర్లోపల్లి, పుదిపట్ల, వెంకటపతి నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న ఉచిత వైద్య శిబిరాల నిర్వహణను ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పర్యవేక్షించారు. చంద్రగిరి నియోజ కవర్గం వ్యాప్తంగా జరిగే ఉచిత వైద్య శిబిరాలకు క్రమంగా ఆదరణ పెరగడంతో జనం కూడా తరలివస్తున్నారు. పెద్ద పంచాయతీలలో మూడు నుంచి నాలుగు రోజులు, చిన్న పంచాయతీలలో రెండు రోజులు చొప్పున వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు.

ఏపీఎల్ క్రికెట్ క్రీడాకారులకు మద్దతుగా 3కె రన్

-16 నుంచి విశాఖలో ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభం

-తిరుపతిలో 3కె రన్ ను ప్రారంభించనున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: మన ఆంధ్ర మన ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) రెండవ సీజన్ క్రికెట్ మ్యాచ్ లు ఈనెల 16వ తేదీ నుంచి విశాఖపట్టణంలోని డాక్టర్ వైఎస్‌ఆర్ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఈ శుభసందర్భంగా అక్కడి క్రికెట్ క్రీడాకారు లకు మద్దతుగా మ్యాచ్‌లు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ క్రికెట్ అసోషియేషన్ వారు 3కె రన్ నిర్వహిస్తున్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు తిరుపతి ఎస్వీయూ సమీపంలోని తారక రామస్టేడియం వద్ద నుంచి 3కె రన్ ను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రారంభం చేస్తారు. తారకరామ స్టేడియం నుంచి బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, క్రిష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు చివరి వరకు 3కె రన్ ను నిర్వహించనున్నారు. ఈ మేరకు క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ విద్యా విధానానికై ఏఐఎస్‌ఎఫ్ పోరు: ఇలప నాగేంద్రబాబు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : దేశవ్యాప్తంగా విద్యారంగ పరిరక్షణ కోసం శాస్త్రీయ విద్యా విధానం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు తెలియజేశారు. ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటా లలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ "స్వాతంత్రం మా జన్మహక్కు"ని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవిం చింది. బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెని నిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకో వడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి నాయకులకు, మాజీ నాయకులకు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తేరే సూర్య, గుణశేఖర్ మరియు సత్యం స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోకులకృష్ణ కళాశాలలో భారత అంతరిక్షయానంపై ప్రత్యేక ఉపన్యాసం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : స్థానిక గోకుల కృష్ణ కళాశాలలో శనివారం నాడు ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విక్రమ్ ఏ సారాభాయ్ జన్మదినాన్ని పురస్కరించు కొని భారత అంతరిక్షయానం పైన ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీహరికోట షార్ నుండి ప్రముఖ శాస్త్రవేత్త మిస్సెస్ ఆర్. ప్రీతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత అంతరిక్ష పరిశోఇధన సంస్థను స్థాపించి ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లడంలో విక్రమ్ సారాభాయ్ పాత్ర గురించి వివరించారు. సైకిల్ మరియు ఎడ్లబండి మీద సాటిలైట్ ను తీసుకువెళ్లే స్థాయి నుండి ఇవాళ చంద్రుని మీదకు మరియు అంగారక గ్రాహం మీదకు ఎవరి సహాయం అవసరం లేకుండా శాటిలైట్ ను పంపే స్థాయికి భారత దేశం వెళ్లగలిగిందంటే అది విక్రమ్ సారాభాయ్ స్ఫూర్తి వల్లనే సాధ్యం అయ్యిందని కొనియాడారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధనల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ.సి.శ్రీనివాస బాబా, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముచ్చకాల సురేష్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తవారిపాళెంలో మొక్కలు నాటిన ఎస్ఐ

విశాలాంధ్ర-చిల్లకూరు: పర్యావరణ పరిరక్షణ లో భాగంగా, నాభూమి-నాదేశం కార్యక్రమంలో శనివారం గుత్తవారి పాళెంలో ఎస్ఐ బి. గోపాల్ , కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. భూతాపాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణకు పాటుపడాలని పిలుపు నిచ్చారు.

సుందర తిరుమల- శుద్ధ తిరుమల కార్యక్రమంలో భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: ఈవో ఎవి ధర్మారెడ్డి పిలుపు తిరుమల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా నిర్వహిస్తున్న "సుందర తిరుమల-శుద్ధ తిరుమల" కార్యక్రమాన్ని శనివారం ఉదయం అలిపిరి టోల్ గేట్ వద్ద టీటీడీ ఈవో శ్రీ ఏవి. ధర్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఈ కార్యక్ర మంలో విద్యార్థులు భాగస్వాములు కావడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు. , తిరుమల ఘాట్ రోడ్లు , నడక మార్గాల్లో టీటీడీ విద్యా సంస్థల్లోని సుమారు 1000 మంది విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులతో ఈ కార్యక్రమం నిర్వహించారని చెప్పారు. పచ్చదనాన్ని పెంపొందించడం, తిరుమల ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిది ద్దడానికి మే 13వ తేదీ టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు , ఉద్యోగులు ఈ కార్యక్రమం నిర్వహించారని చెప్పారు . ప్రతి మూడు నెలలకోసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో ఉప యోగం ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో. జేఈవో శ్రీమతి సదా భార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం విసి ఆచార్య రాణి సదాశివ మూర్తి, ఎస్ వి యు విసి ఆచార్య రాజారెడ్డి, మహిళా యూనివర్సిటీ విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ శ్రీమతి రజని,ఎస్ ఈ - 2 శ్రీ జగదీ శ్వర్ రెడ్డి, డిఇఓ శ్రీ భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్ ,ఆరోగ్య శాఖ అధికార్లు డాక్టర్ శ్రీదేవి, %ణతీ%. సునీల్ వివిధ టీటీడీ కళాశాలల ప్రిన్సిపాళు ,, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

అల్లాడిపోతున్న పల్లెజనం

- గ్రామాల్లో రాత్రి పూట కరెంట్ కట్
- ఉక్కపోతలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాత్రిపూట గ్రామాల్లో కరెంట్ కట్ చేస్తుండడంతో పల్లె జనం అల్లాడిపోతున్నారు.పల్లె ప్రాంతాలన్నీ అంధకారంలో ఉన్నాయి.పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా యథాతథంగా కొనసాగుతోంది.రాష్ట్ర వ్యాపితంగా గ్రామీణ ప్రాంతాల్లోనే కోతలు విధిస్తున్నట్లు అధికారయంత్రాంగం చెబుతోంది.కొద్ది రోజులుగా ఉన్న కోతల వల్ల పల్లెల్లో ఉక్కపోతలతో వృద్దులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి.గ్రామీణ ప్రభుత్వ వైద్యశాలల్లో కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా లేక రోగులు గొడవలకు దిగుతున్నారు.శుక్రవారం రాత్రి పెనుమూరు ప్రభుత్వాసుపత్రి లో కరెంటు లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేక రోగులు నరకయాతన అనుభవించారని స్థానికులు చెప్పారు. పల్లె జనం విద్యుత్ సరఫరా విషయమై స్థానిక విద్యుత్ అధికారులకు వేలాది ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తెలిసింది.ఇది ఏమయినా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని పల్లె ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు.

కనీసం వేతనాల అమలుకుకోసం పోరాటాలకు సిద్ధం కండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ అంగన్వాడీలకు పిలుపు. చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలంలోని అంగన్వాడి ప్రాజెక్టు విస్తృత స్థాయి సమావేశం ఆ ప్రాజెక్టు నాయకురాలు లక్ష్మీనరసమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లాను ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ ప్రభావతి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేయాలని ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కన్నా వెయ్యి రూపాయల అదనంగా వేతనం ఇస్తానని హామీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ భద్రత పని భారం తగ్గింపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజివిటీ ఇంప్లిమెంట్ చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా అంగన్వాడి వాళ్ళని గుర్తించాలని మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని దాని వలన ఇబ్బందులు వస్తున్నాయని కావున ప్రభుత్వం వెంటనే సెల్ ఫోన్లు మార్చాలి అని డిమాండ్ చేశారు , అందులో భాగంగానే కార్మికుల సమస్యల పరిష్కార సాధన కోసం విజయవాడలో ఈనెల అనగా ఆగస్టు 27వ తేదీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో అంగన్వాడి సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని , ఆ సదస్సులో భవిష్యత్తు పోరాట ప్రణాళికను రూపొందించి రాబోయే నాలుగో నెల కాలంలో ఉద్యమం నడపాలని ఈ ప్రభుత్వాలు కళ్ళు తెరిచి మహిళా కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సదస్సు జయప్రదం చేయాలని చిత్తూరు జిల్లాలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ , అధ్యక్షురాలు ప్రభావతి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు,ఈ సమావేశానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ అంగన్వాడి ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు కాంచనమాల కార్వేటినరం ప్రాజెక్టు లీడర్లు రాధమ్మ చెంచులక్ష్మి లక్ష్మీనరసింహ పద్మ సౌధామి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని మండిపేట సచివాలయ పరిధి లోని కాలవపల్లి, ఊసరపెంట గ్రామాలలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించి 699 గృహాలను సందర్శించడం జరిగింది. మండిపేట పంచాయతీ నూతన గ్రామ సచివాలయ భవనం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పాల్గొ న్నారు. గడపగడపకు వెళ్లి నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి బుక్లెట్ అందిస్తూ, వాలంటీర్లు స్పంది స్తున్నారా అంటూ ఆరా తీసి, ప్రతి గడపలో ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ.... సీఎం జగనన్న అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాను. ఈ కార్యక్ర మంలో రూరల్ మండల కన్వీనర్ బాలాజీనాయుడు,ఏఎంసీచైర్మన్‌హేమంత్‌కుమార్‌రెడ్డి,ఆసుపత్రిఅభివృద్ధికమిటీచైర్మన్‌చెంగారెడ్డి,సింగల్ విండో చైర్మన్ రాజారెడ్డి, సర్పంచుల సంఘం అధ్య క్షులు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, డి ఎస్ రాజేష్, జగన్మోహన్ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ ఏనుగుల దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో పలమనేరు రేంజ్ నందు నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవము వేడుకలకు పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఏనుగుల్ని అందరూ ఎంతో ఆప్యాయంగా ప్రేమగా చూస్తే భారతదేశ సంస్కృతి సంప్రదాయాల్లో అది ఒక భాగమైంది. ఆసియా ఖండంలో ఏనుగులు అత్యధికంగా భారతదేశంలోనే కనపడతాయి. అటువంటి ఏనుగుల్ని పరిరక్షించాలని శనివారం "ప్రపంచ ఏనుగుల దినోత్సవం" సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దామని ఎఫ్ ఆర్ వో శివన్న తో కలిసి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, సురేంద్ర, రమేష్, గార్డు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - పుంగనూరు: మాదిగల విశ్వరూప మహాసభ ఆగస్ట్ మూడో వారంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో జరగనుండడంతో సభ విజయవంతం చేయడం కొరకు సన్నాహ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నర్సింహులు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎంఆర్పిఎస్ నాయకులతో శనివారం రోజున సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొడ్డ రామకృష్ణ పాల్గొని ఆయన మాట్లాడుతూ మాదిగల సంక్షేమమే లక్ష్యంగా ఎస్సీ వర్గీకరణ ముఖ్య లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరుగుతున్న మాదిగల విశ్వరూప మహాసభకు రాష్ట్రంలో ఉన్న మాదిగలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఇప్పటినుండే ప్రతి గ్రామ గ్రామాన సన్నాహ్ సభలు నిర్వహించి మాదిగలంతా ఐక్యతతో మన హక్కులను ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి సాధించుకుందామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణ నాగభూషణం అంజప్ప హరిబాబు గోవిందు సుబ్రహ్మణ్యం సోము మనీ పేదూరు నారాయణ శ్రీరాములు శ్రీనివాసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల తిరస్కరణపై ఆర్డీవోకు ఫిర్యాదు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామ పంచాయతీకి చెందిన 6 వ వార్డు నెంబరుకు టిడిపి మద్దతు దారులు సెల్వం, మణికంతల నామినేషన్లు తిరస్కరణపై తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు అభ్యర్థులు, శనివారం కుప్పం ఆర్డీఓ శివయ్యను కలిసి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముని రత్నం, చంద్రబాబునాయుడి వ్యక్తి గత కార్యదర్శి మనోహర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు తమ పార్టీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు తిరస్కరణ పై అప్పీలు పత్రాలను ఆర్డీవోకు అందజేసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తమ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల ను తిరస్కరించేందుకు ఎన్నికల అధికారి చూపిన కారణం సహేతుకంగా లేదని ఆర్డీవో కు వివరించడం జరిగిందని ఎన్నికల అధికారి ఏకపక్షంగా వ్యవహరించారని , వైసిపి, టిడిపి నామినేషన్ల పత్రాల ను క్షుణ్ణంగా పరిశీలించకనే టిడిపి మద్దతు దారులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను తిరస్కరించడంపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరామని దీంతో ఆర్డీవో స్పందిస్తూ దీనిపై ఎన్నికల అధికారి వివరణ తీసుకుని న్యాయం చేస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారని తెలిపారు కార్యక్రమంలో మండల తెదేపా మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి పత్రానారాయణచారి, నేతలు సీతాపతి,రామకృష్ణప్ప, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, రాంమూర్తి, జయశంకర్, తదితరుల పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య

విశాలాంధ్ర -చిత్తూరు: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య హెచ్చరించారు .ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల సమావేశం చిత్తూ రులోని ఎస్టియు కార్యాలయంలో సురేష్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, కుప్పం, పలమనేరు, పుంగనూరు, నగరి మున్సిపా లిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి తమ ఆరోగ్యాలను సైతం లెక్కచే యకుండా సేవలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో అయా మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు జిల్లాలోని కొన్ని మున్సిపాలిటీలో కార్మికులకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు కార్మికులు మరణిస్తే వారికి మట్టి ఖర్చులు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు, వారి కుటు ంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం కార్మికులకు ఇవ్వవలసిన సోపు, నూనె, చెప్పులు, యూనిఫారం, క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ లో మున్సిపాలి టీల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్యం కార్మికులకు ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలో ఒక విధంగా జీతం చెల్లిస్తుంటే చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ పారి శుద్ధ్యం కార్మి కులకు అధికారులు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడున్నర సంవత్సర కాలంగా సంబంధిత అధికా రులు దృష్టికి తీసుకెళుతున్న సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికులను పొట్ట కొడు తున్నా రని తీవ్రంగా విమర్శించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య ఔట్సోర్సింగ్ కార్మికులకు అందరికీ సమానంగా జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోకపోతే 28వ తారీకు నుండి ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు హెచ్చ రించారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్, ఏఐటీయూసీ నాయకులు కే.మణి, దాసరి చంద్ర, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వాసు, నాగయ్య, శ్రీనివాసులు, బి. చంద్ర,సుగుణ, జయశంకర్, సురేష్, సుబ్రహ్మ ణ్యం,ఈశ్వర్, సుకన్య, వెంకట్రావు, బల్లెమ్మ, ఆదిలక్ష్మి, సుభాషిని, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సంతాన వెంకటేశ్వర స్వామి అభిషేకం పూజలు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని వేపంజేరి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయకోనేటి వద్ద గల సంతాన వెంకటేశ్వర స్వామికి అభిషేకం పూజలు వైభవంగా నిర్వ హించారు. ప్రధాన ఆలయంలో శనివారం స్వామి, అమ్మవార్లను సుప్రభాత సేవతో మేలుకొలుపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లావెంకటేష్‌లురెడ్డి, పలువురు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో సామూహిక నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కించాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరావు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేస్తున్న జీవో 117ను రద్దు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని యధావిధిగా అమలు చేయాలని, జూన్‌లో బదిలీ పదోన్న తులు పొందిన టీచర్ల జీతాలను వెంటనే చెల్లించాలని, అశాస్త్రీయ మైన ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఫ్యాప్టోచైర్మన్‌మునాఫ్,ఎస్‌టియుజిల్లాఅధ్యక్షులుదేవరాజులరెడ్డి యూనియన్‌నేతలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్వజా అవరోహణంతో ముగిసిన ఆడికృత్తిక ఉత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: స్కంధ పుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవ సేన సమేత శ్రీసుబ్రమ ణ్య స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం దోజారోహణంతో వైభవంగా ముసింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొ లిపి మూలవిరాట్కు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనం తరం స్వామివార్లను పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే వేద పండితులు వేద మంత్రాల నడుమ ద్వజా అవరోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు ఐదో రోజు కూడా కావళ్లతో వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు కే.కేశవరెడ్డి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో కృష్ణనాయక్, ఆలయ కమిటీ సభ్యులు పయణిరెడ్డి, కుప్పారెడ్డి, కుమారాచారి,జయమ్మ, రేవతి, హరికుమార్ పలువురు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాం

విశాలాంధ్ర - చిత్తూరు : నియోజకవర్గం గుడిపాల మండలంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ 113వ రోజు మండల పార్టీ అధ్య క్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో బసవపల్లి గ్రామపం చాయతీకి చెందిన రెట్టగుంట గ్రామ వాస్తవ్యులు బాలాజీ మన వాళ్లు , మోవిక్ సుశాంత్ వారిద్దరూ జన్మదిన సందర్భంగా భోజనం విస్తరణ నిర్వహించడం జరిగింది ,ఇందులో పాల్గొ న్న వాళ్లు ,వాళ్ల కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ రవినాయుడు, మండల కార్య దర్శికిట్టు, చిట్టియాదవ్,ఎత్తురాజులనాయుడుతదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం నారాయణ స్వామికి చేదు అనుభవం

--- మా గ్రామానికి వద్దంటూ కంచెవేసిన వైనం ---

విశాలాంధ్ర- వెదురుకుప్పం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామికి చేదు అనుభవం ఎదురైంది.సాక్షాత్తు సొంత పార్టీ నేతలే తమ ఊరికి రావద్దు అంటూ కంచవేసిన వైనం.వివరాల్లోకి వెళితే .. పెనుమూరు మండలం గుంటిపల్లి లో శనివారం గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్ర మానికి డిప్యూటీ సీఎం నారాయణ స్వామి వస్తున్నారని తెలుసుకొన్న స్థానికులు తమ గ్రామానికి రావద్దని కంచె వేసి తమ అభిప్రాయం పరోక్షంగా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.తమ గ్రామంలో రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచెలను వేసి వైసిపి జెండా లను కట్టారు.ఇదంతా ఎన్నారై ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేందర్ రెడ్డి వర్గం చేసిందని నారాయణ స్వామి వర్గం ఆరోపిస్తున్నారు. పోలీ సులు చొరవ తీసుకుని కంచె తొలగించినట్లు చెబుతున్నారు. గత కొద్ది కాలంగా ప్రభుత్వ సలహా దారు జ్ఞానేంద్రరెడ్డి వర్గానికి ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామికి విభేదాలు ఉన్న విషయం విదితమే. పెనుమూరు లో కొద్ది రోజు లుగా గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి స్తున్న క్రమంలో అక్కడక్కడా వైకాపా కు చెందిన మరో వర్గం నారాయణ స్వామిని ఎదో ఒక రకంగా అడ్డుకుంటున్నారనే ప్రచారం కొనసాగుతోంది.అదే తరహా లో నారాయణ స్వామి ప్రెస్ మీట్ లో ఏర్పాటు చేసి జ్ఞానేంద్ర రెడ్డి ని,అతని అనుచర వర్గాన్ని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని సలహాదారు వర్గం ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా అధికార పార్టీలో రాష్ట్ర స్థాయిలో కీలకమైన పదవుల్లో ఉన్న ఇద్దరు సీనియర్ నేతలు ఇలా ఒకరిపై ఒకరు విబేధాలు తారాస్థాయికి చేరుకుంటున్న క్రమంలో పార్టీ అధిష్టానం చర్యలే తరువాయి అని నియోజకవర్గ పరిధిలో చర్చలు సాగుతున్నాయి.ఈ ఇద్దరి గొడవలు తీవ్రమై పార్టీ నష్టం వాటిల్లకుండా పార్టీ అధినా యకులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని క్షేత్ర స్థాయి పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి.

ప్రధాని కార్యాలయం నుండి ఎల్లప్ప భార్య మురలమ్మ ఆహ్వానం

విశాలాంధ్ర - పలమనేరు : ఈనెల 15వ తేదీ దేశ రాజ ధాని న్యూఢిల్లీ ఎర్రకోటలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కావాలంటూ పలమనేరు పట్టణం గంటా ఊరు చెందిన ఎల్లప్ప భార్య మురళమ్మ దంపతులకు ప్రధాని కార్యాలయం నుండి ఆహ్వానం అందింది. వీరు జాతీయ జెండా ఎగర వేసే ఎర్రకోటలోకి ప్రత్యేక అతిథులుగా హాజరు కావ డమే కాకుండా మాజీ ప్రధానులు ఇతర దేశాల దౌత్యాధికారులు సరసున ఆసీనులైన అవకాశం కల్పించారు. దేశం మొత్తం మీద 75 మంది కళాకారులకు ఆహ్వానం అందగా వీరిలో గంటా ఊరు కు చెం దిన దంపతులు ఉన్నారు.కేంద్ర ప్రభు త్వం జన్ బాగీ దాది ధార్మినీ కతకు అనుగుణంగా ఎర్రకోట కళ నుండి ఎల్లప్ప దంపతులుఎన్నిక కావడం జరిగింది. వీరు గత 40 సంవత్స రాల నుండి పొటరీ కల ద్వారా జీవిస్తున్నారు. ఏపీ,తెలంగాణరాష్ట్రాల నందు సుమారు 500 మంది ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇతని కళా నైపుణ్యం, సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే స్టేట్ అవార్డు ఇచ్చి గౌరవిం చింది. న్యూఢిల్లీకి ప్రధానమంత్రి కార్యాలయం ఖర్చులతో రేపు విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరి వెళతారు.

యాదవ సమాజ భవిష్యత్తు గ్యారెంటీ ఆత్మీయ మహాసభను జయప్రదం చేయండి

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకటరెడ్డియాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో ఉన్న వైసిపియాదవ సమాజం భవిష్యత్తు గ్యారెంటీ ఆత్మీయ మహాసభను పుంగనూరు సమీపాన రాంపల్లి బైపాస్ రోడ్డు జగనన్న కాలనీ నందు ఈనెల 14వ తేదీన ఉదయం 9:30 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ పేర్కొన్నారు ఈ సభ నందు వైసిపి యాదవ సమాజ సంక్షేమంపై రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారుమూరి నాగేశ్వరరావు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలియజేశారు అంతేగాక ఈ ఆత్మీయ మహాసభకు మాజీ మంత్రులు రాజ్యసభ సభ్యులు శాసనమండలి సభ్యులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తరలి రావడం జరుగుతుందని తెలియజేశారు నియోజవర్గ పరిధిలో ఉన్న యాదవ సమాజం అంతా తమ కార్యక్ర మంగా భావించి ఒకరికొకరు తోడుగ తరలివచ్చి జయప్రదం చేయా లని కోరారు క్షేత్రస్థాయిలో సభ ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ప్రత్యేకదృష్టిసాధించడంజరిగింది రాష్ట్ర యాదవనాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై పిహెచ్‌సి సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం

విశాలాంధ్ర - పెనుమూరు: జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి సంపత్ కుమార్ ఆదేశాలు మేరకు పెనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారంకు జాతీయ మానవ హక్కుల మండలి సభ్యులు శనివారం ఉదయం సందర్శించారు. పెనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్వర్టర్ లేక పోవడంతో రాత్రి కరెంటు పోయిన సమయంలో రోగులు చీకటిలో ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ఫ్యాన్లు కూడా లేక పోవడంతో రోగులు నరక యాతన పడుతున్నారన్న సమాచారం మేరకు ఎన్ హెచ్ ఆర్ సి బృందం వైద్యా ధికారి శిల్పను ప్రశ్నించారు. పిహెచ్‌సిలో వైరింగ్ ప్రాబ్లం వల్ల ఉన్న ఇన్వర్టర్ కాలిపోయిందని ఆమె సమాచారం ఇచ్చారు. బుధ వారం లోపు వైరింగ్‌తో పాటు రెండు ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి చెప్పారు. దీనికి ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం స్పందిస్తూ శనివారం తిరిగి తమ బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ కన్వీనర్ బుల్లెట్ రవికుమార్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎన్. హెచ్. ఆర్.సి కన్వీనర్ కంచర్ల చక్రవర్తి నాయుడు, గంగాధరనెల్లూరు నియోజకవర్గ మీడియా సెల్ ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంకు యూపీఎస్ బహూకరుణ

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు నందు వెలసిన శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామి దేవాలయము నందు నిత్యము విద్యుత్ అంతరాయం సమస్య ఎక్కువగా ఉన్నందని తెలియడం తొ దాత గా ముందుకు వచ్చిన హెూసుకోట కర్ణాటక రాష్ట్రం కు చెందిన హెచ్. ఎస్.వేణుగోపాల్ భక్తుడు ఆలయంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి లూమినియస్ కంపెనీ కు చెందిన యూపీఎస్ 37000రూ. విలువ జేసే 18000 ను. శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామి దేవాలయమునకు ఈరోజు అనగా 12.08.2023 హెచ్ ఎస్ వేణుగోపాల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ జె. మునెంద్రబాబు ఆధ్వర్యంలో బహూకరి ంచడం మైనది. ఈకార్యక్రమంలో పుంగనూరు టెంపుల్ ఇన్స్పెక్టర్ జె. మునెంద్రబాబు. ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్లు. చంగప్ప మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేయడం తమ అదృష్టం



విశాలాంధ్ర - కార్వేటినగరం: పేదలకు అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నానని ఫిజియోథెరపిస్టు డాక్టర్ బీ. ఝాన్సీ అన్నారు. శనివారం వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలో తిరుపతికి చెంది. ఫిజియోథెరపిస్టు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణు గోపాలస్వామి. ఆలయ ఆవరణంలో పేదలకు అన్నదానం చేయడం ఓ వరంగా భావిస్తున్నాని. తెలిపారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ. అన్నిదానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అలాంటి సేవలు అందించే వారికి స్వామివారి అభయం ఎప్పుడూ ఉంటుందన్నారు. టీటీడీ అనుసందాన ఆలయాల్లో ఒక్కటైన వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణంలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి పేదలకు అన్నదానం చేపట్టి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆలయ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.

ఘనంగాఎన్. వి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: చదల్లా పుంగనూరు మండలం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త స్వచ్ఛంద సేవకుడు వేణుగోపాల్ రెడ్డి 39వ జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఆయన నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో గత ఐదేళ్లుగా విద్య వైద్య ఆధ్యాత్మిక సేవా రంగాలలో తన విశిష్టతను కనబరిస్తూ సేవలందిస్తున్న వేణుగోపాల్ రెడ్డి లాంటి సేవకుడు నియోజకవర్గంలో మరింత స్థాయికి ఎదగాలని మాజీ శాసనసభ్యుడు గోపాల్ ఆకాంక్షించారు. సొంత కష్టంతో సంపాదించి ప్రజల కష్ట సుఖాలకు బాసటగా నిలుస్తున్న వేణుగోపాల్ రెడ్డి లాంటి యువకుడు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆధ్యాత్మిక విద్యా వైద్య ఆరోగ్య సేవలు అందజేస్తున్నామని కరోనా సమయంలో నియోజకవర్గ వ్యాప్తిగా 500 మంది పైగా ప్రైవేటు ఉపాధ్యాయులకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నమన్నారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రజలకు వైద్య సదుపాయాలు అందిస్తూ కరోనా సమయంలో అన్నదాన కార్యక్రమం ద్వారా పోషకాహారం, విటమిన్ ట్యాబ్లెట్లు, మాస్కులు, శానిటైజేర్ ల ఏర్పాటుకు ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అందించిన సేవ మరువలేనిదన్నారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు కార్యక్రమానికి ఆశీర్వదించడానికి వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు సెప్టెం బర్ తొలివారం నుంచి ప్రజలకు మరింత దగ్గర అవడానికి ప్రజలతో మమేకం అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గం లో ప్రతి మండలానికి ప్రతి ఇంటికి వెళ్తానని వారి అదృష్టం మేరకు రాజకీయాల్లోకి పాల్గొనే ప్రకటన చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను వందలాది మందితో సత్కరించారు. అనంతరం ఆయన 39 కిలోల కేకులు కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. పరిసర గ్రామాలనుంచి వచ్చిన వేలాదిమంది ప్రజలకు బోధన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నరేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, విరూపాక్ష, చిన్నా, శంకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి. సందీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, మహేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

భక్తులకు భద్రత కల్పించలేరా

- నడక దారిలో ఎయిర్ గన్స్ పెట్టించి శబ్దాలు చేయించాలి
- చిరుత పులి దాడిలో ప్రాణాలు పోగొట్టుకున్న పాప కుటుంబాన్ని టీటీడీ ఆదుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల నడకదారిలో వస్తున్న భక్తులకు భద్రత కల్పించలేని టీటీడీ ఎందుకు ఉన్నట్లు ? చిరుత పులి దాడిలో ప్రాణాలు పోగొట్టుకున్న లక్షిత కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి .మురళి డిమాండ్ చేశారు. గత రెండు నెలల కాల వ్యవధిలో ఇలాంటి భయానిక పులులు దాడులు జరగడం అత్యంత బాధాకరం అన్నారు ఇలాంటి పులులు భక్తుల ప్రాణాలు తీస్తుంటే అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప శాశ్వత పరిష్కారాన్ని ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదని భక్తులన్నా ప్రజలన్నా టిటిడి యాజమాన్యానికి పట్టదా లేక ఏదేమైతే మాకేంటి అనేటువంటి నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తున్నారా అనేది అర్థం కావడం లేదన్నారు. తిరుమల లో అన్ని శాఖలలో పనిచేస్తున్న అధికారుల ఏం చేస్తున్నారని అధికారులు ఏళ్లకు ఏళ్లుగా తిష్ట వేసుకుని కూర్చుని దేవుడు సొమ్మును హరించుకు తింటున్నారని వీళ్ళ ఎవరికీ బదిలీలు లేకపోవడంతో ఎలాంటి బాధ్యతలు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుమలలో ఎంతో మంది సెక్యూరిటీ గార్డు లు కొండపైన అధికారుల చుట్టూ అధికార ఇళ్ల కాడ కాపలా కాస్తున్నారు తప్ప భక్తులకు భద్రత కల్పించడంలో సెక్యూరిటీ, పోలీసు, ఫారెస్ట్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. శ్రీవారి మెట్టు నడకదారులలో ఎయిర్ గన్స్ పెట్టించి శబ్దాలు చేయడం వల్ల పులుల భారీ నుండి భక్తులను రక్షించు కోవ చ్చని టీటీడీ యాజమాన్యం తక్షణమే ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాణాలు పోగొట్టుకున్న నెల్లూరుకు చెందిన బాలిక లక్షిత కుటుంబానికి టీటీడీ పూర్తి సహకారం అందించి ఆ కుటుం బంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేశారు. చిరుత పులి బారిన పడి చనిపోయిన లక్షితకు సంతాపం వారికుటుంబ సభ్యులకు సానుభూతిని ఈ సందర్భంగా ప్రకటించారు.

సిపిఐ విజయం - పంట కోసుకున్న రైతులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సిపిఐ నాయకులు పోరాటం తోనే మండలం లోని కాటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో వి. ఎస్. పురం దళితులు శనివారం సాగు చేసుకున్న సద్ద పంటను కోసుకున్నారు ఈ సందర్భంగా కత్తి ధర్మయ్య, కత్తిరవిలు సిపిఐ పోరాటంతో సుమారు 50 సంవత్సరాల నుంచి. సాగు చేస్తున్న భూములలో సాగు చేసుకున్న పంట కోసుకున్నారు. వి.ఎస్.పురం గ్రామంలో సర్వే నెంబర్లు 340, 341,భూములను దళితులు సిపిఐ అండతో సుమారు 50 సంవత్సరాలుగా 70 కుటుంబాల వారు భూమిని సాగు చేసుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ పలుకుబడితో రెవెన్యూ అధికారుల అండదండలతో బోగస్ పట్టాలు సృష్టించుకుని అనుభవంలో ఉన్న దళిత రైతులను భయాందోళనకు గురిచేస్తూ రాన్నని రైతుల ఆరోపించారు, రెవెన్యూ అధికారుల రైతులకు సర్వే చేసి పట్టాలు ఇవ్వా లని కోరుకున్నారు, భూములు స్థానికేతరులు, అనర్హులు చేతుల్లో ఉన్నా యి, ఎస్సీ,ఎస్టీ,బీసీ కూలాలలో భూమిలేని నిరుపేదలతో కలసి సిపిఐ పోరాటం చేసింది .ప్రతి పేదకుటుంబానికి రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కోనేరు రంగారావు గారి సిఫారసులు అమలుచేయాలని మండలంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సిపిఐ నాయకులతో పోరాటం చేసిన ఈ భూములను పంటను దళితులు కోసుకున్నారు ఈ విజయం సిపిఐ సాధించిందని కమ్యూనిస్టు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో కృష్ణయ్య,శ్రీను, ఫిటర్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట పట్టణ సమీపంలోని తిమ్మాజీ కండ్రిగ వద్ద స్వర్ణముఖి నది తీరాన ఉన్న ధ్యాన కేంద్రంలో శనివారం వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, హ్యాండ్ స్టిక్ లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరు పతి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్మోహన్ మాట్లా డుతూ తమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేతనందిం చడం కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావా లని కోరా రు. ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డి కృష్ణమ నాయుడు, కేసి సుబ్రహ్మణ్యం, సుబ్ర హ్మణ్యం, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్ కుమార్, జె.వి.వి నాయకులు అవధానంరాజశేఖర్,పొజర్లప్రసాద్, మొండెం బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మద్దతురాలిని కాను

స్థానిక సర్పంచ్, ప్రజల మద్దతుతో వార్డుకు పోటీ చేశాను

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం లో చెప్పిన ఇంద్రానగర్ ఏడవ వార్డ్ మెంబర్ సెల్వి వరదయ్యపాలెం స్థానిక ప్రజల మద్దతు తో, వైఎస్ఆర్సీపీ స్థానిక ఇందిరానగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వీరభద్రం సహకారంతో ఇందిరానగర్ గ్రామ పంచాయితీ 7 వ వార్డుకు ఏకగ్రీవం గా ఎంపికైన మీంజూరు శల్వి తెలిపింది. ఆమె టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం పై శనివారం ఆమె ..స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎంపీపీ చాంబర్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి కండించింది . తమను సంప్రదించకుండా.. ఇలా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించింది. నేను తటస్థ సభ్యురాలిగా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపింది.రాజకీయాలకు అతీతంగా జరిగే వార్డు సభ్యుల ఎన్నికలకు కూడా రాజకీయాలు ముడి పెట్టడం సరికాదని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.ఈ సమావేశంలో బుచ్చినాయుడు కండ్రిగ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం రెడ్డి,వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ చిన్నవైయస్సార్సీపి నాయకులు గిరిరెడ్డి, శ్రీనురెడ్డి, శివారెడ్డి,పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టోపై టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోపై శనివారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డులో నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జి.విజయకుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి ఆధ్వర్యంలో ఈ ప్రచారం జరిగింది. టీడీపీ ఇంటింటికీ వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోపై వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్... 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల మహిళలకు నెలకు రూ. 1,500 ఇస్తామన్నారు. రైతులకు ఊఏడాదికి రూ.20వేలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శాంతమ్మ, అనిత, గోవిందు, శ్రీలక్ష్మి, సుజాత ,సుభాషిణి, మునిరాజా, ఢిల్లీ బాబు, కాసరం రమేష్, తీర్థం వెంకటేశ్వర్లు, తులసి, అమరావతి, వసంతమ్మ,కుమారి, యాదగిరి, చంద్ర కళ, సునీమా, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం

అరసం ఆధ్వర్యంలో సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజా యుద్ధనౌక, ప్రజా గొంతు, సమాజంలోని అసమానతలపై, హక్కులపై తన కలంతో గళంతో ప్రజల్లో చైతన్యం నింపిన గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు కవులు, రచయితలు, మేధావులు కొనియాడారు.గద్దర్ జీవితమంతా ఉద్యమ పోరాటాల జీవనమేనని చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచాలని పలువురు కొనియాడారు. శనివారం అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో బైరాగిపట్టెడలోని గంధమ నేనిశివయ్య భవనంలో యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్నలు నిర్వహణలో గద్దర్ సంస్మరణ సభ నిర్వహించి ఆయన పాటలను నివాళిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిన్నం పెంచలయ్య, నాగరాజు, కడివేటి మునిరత్నం ఆలపించారు.ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు తమటం రామచంద్రారెడ్డి, మన్నవగంగాధర ప్రసాద్, పేరూరు బాలసుబ్రమణ్యం, మల్లారపు నాగార్జున, కలువ గుంట రామ మూర్తి, టెంకాయల దామోదరం, ఆకుల మల్లేశ్వరరావు, ఎస్టీయూ నాయకులు గాజులనాగేశ్వరరావు, సి.పి.ఐ నాయకులు రామానాయుడు ,సురేంద్ర,చంద్రారెడ్డి,లక్ష్మీనారా యణ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని నారాయణ హైస్కూల్ లో శనివారం నాయుడుపేట నారాయణ హై స్కూల్ ఏజీఎం గురవయ్య ఆధ్వర్యంలో గూడూరు, సూళ్లూరు పేట, వెంకటగిరి, నాయుడుపేటలలోని నారాయణ పాఠశాలలో ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పిల్లల కేంద్రీకృత విద్య, బోధనా విధానం, ఆహ్లాద కర వాతావరణం, పాఠ్య ప్రణాళికలపై శిక్షణ నిర్వహించారు. దీనితోపాటు అబాకస్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ రియాజ్, కోఆర్డినేటర్ ప్రిస్కెల్లా,ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఏవో షేక్ గౌస్ బాషా, వైస్ ప్రిన్సిపాల్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుమియాన్‌ను ఆవిష్కరించిన టయోటా

విశాలాంధ్ర - తిరుపతి : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) దేశీయ విపణిలోకి సరికొత్త బహుళ వినియోగ వాహనం (ఎంపివి) రుమియాన్ ను ఆవిష్కరించినట్లు టీకేఎం వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఈ విభాగంలో కంపెనీకి 30 శాతానికి పైగా వాటా ఉంది. కొత్త వాహనం ఏడు సీట్లు, 1.5 లీటర్ పెట్రోల్ ఇంజన్, 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్ మిషన్స్ తో వస్తోంది. సిఎన్జి వేరియంటు కూడా లభ్యం అవుతుందని తెలిపారు. వాహనం ధర బుకింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. పెట్రోల్ పై లీటరుకు 20.51 కిలోమీటర్లు, సిఎన్జి పై కిలోకు 26.11 కిలోమీటర్లు చొప్పున మైలేజ్ ఇస్తుందన్నారు. రాబోయే పండుగ సీజన్లో ఈ మోడల్ ను మార్కెట్ లోకి తీసుకొస్తామని వెల్లడిం చారు. టయోటా, సుజుకి మధ్య కుదిరిన అంతర్జాతీయ సహకార ఒప్పందం కింద రుమియాన్ ను మారుతి సుజుకి ఉత్పత్తి చేసి, టీకే ముక్కు సరఫరా చేస్తుందని తెలిపారు. వినియోగదారులు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెల్ టవర్ ఎక్కిన యువకుడు

విశాలాంధ్ర - వాకాడు: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి టవర్ పై పడుకున్న వాకాడు దళిత వాడికి చెందిన పనబాక ప్రసన్న కుమార్(30) సమాచారం అందుకున్న వాకాడు ఎస్సై రఘునాథ్ సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందం.

బూత్ లెవెల్ ఏజెంట్లు ,నాయుకులతో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరిటౌన్, వెంకటగిరి రూరల్, బాలాయపల్లి, డక్కిలి మండలాల బూత్ లెవెల్ ఏజెంట్స్‌లతో నాయకులతోను...రాష్ట్ర కమ్యూనిటీ డెవల ప్మెంట్ బోర్డ్ చైర్మన్, వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకట గిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరిలోని వారి నివాసంలో భేటీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ వాటర్ల సవరణలో ప్రతి ఒక ఏజెంట్ సమిష్టిగా పనిచేయాలన్నారు. ఇతర ప్రదేశాల్లో ఉన్న వారు, మృతి చెందిన వారు వివరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకుపో వాలన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ సీఎంగా చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో మాజీ ఏయంసి , యంపిటిసి

విశాలాంధ్ర-చిల్లకూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడి రూపొందించిన నాదేశం-నాభూమి కార్యక్రమంలో భాగంగా భారతదేశం జాతీయ జండా కు వందనం సమర్పణ, మొక్కలు నాటుట , పెద్దలకు సత్కారం , 75 సంవత్సరాల భారత్ కి ఆజాది మహోత్సవం, నేలతల్లికి వందనం తదితర అంశాలతో శనివారం ఉడతావారిపాళెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాలలో మాజీ ఏయంసి నల్లరెడ్డి రమేష్ రెడ్డి, స్థానిక యంపిటిసి సభ్యులు సన్నారెడ్డి చంద్రారెడ్డిలు పాల్గొన్నారు. తిరుపతి మరియు చిత్తూరు జిల్లా ల నోడల్ అధికారి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవం జరిగింది. ఉపాది ఏపిడి వరప్రసాద్ కార్యక్రమం విశిష్ఠత వివరించారు. యంపిడివో నిర్మలదేవి సందేశం ఇచ్చారు. ఉపాది కూలీలు, క్షేత్ర సహాయకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కలవకొండలో అన్నదానం

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ ఛైర్మన్ కందల ఆనందరావు ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిప్పగుంటపాళెం ఎల్లంటి గజేంద్ర రెడ్డి, కలవకొండ కందల సుదాకర్‌లు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ఆలయ ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ పర్యవేక్షణలో జరిగింది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు

ప్రతిఒక్కరూ సహకరించండి: డిఎస్పీ

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని చంద్రగిరి డిఎస్పీ యశ్వంత్ కోరారు శనివారం రామచంద్రాపురం మండలం పోలీస్ స్టేషన్లో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకుని నిర్వహించాలన్నారు సోషియల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలతో పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు ఒక వ్యక్తి పై మూడు కేసులు నమోదయితే ఫీడియాక్ట్ కేసు నమోదు చేస్తామ న్నారు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా వాతావరణంలో ఉండేందుకు పోలీసులకు సహకరించాలని కోరుతూ అయా రాజకీయ పార్టీలు స్నేహపూర్వకంగా మెలగాలన్నారు ఈ సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి,వల్లేటి భాను కుమార్ రెడ్డి, యన్ యోగానంధ్ రెడ్డి, కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్,నడవలూరు గణపతిరెడ్డి, పుష్పకాంత్ రెడ్డి,తెలుగు దేశం పార్టీ నాయకులు మేకల తిరుమల రెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, చినబాబు, కొట్టే నరసింహారెడ్డి,రావిళ్ళ గిరి బాబు, ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి కొల్లం గుంట మునిరామిరెడ్డి, దుర్గ సముద్రం హరిప్రసాద్ ఎస్ ఐ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించండి: మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు విలేకరి సమావేశంలో మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ ఆజాది కా అమృత్మహోత్సవ్ లో భాగంగా మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై ఆగస్టు 13 నుండి 15 వరకు జాతీయజెండాను ఆవిష్కరించే "ఘర్‌ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ క్రీడాశాఖా మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు.ప్రతి ఇంటిపైనా మన భారత జాతీ య జెండాను ఎగురవేయడం ద్వారా మన దేశంపై మనకున్న ధేశభక్తిని చాటుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.సియం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఘర్ తిరంగా కార్యక్రమం గ్రామస్థాయి నుంచి విజయవంతం చేయాలని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని అన్నారు.అదే స్ఫూర్తితో తన నగరి నియోజకవర్గంలో కూడా ప్రతి ఇంటిపై జాతీయజెండాను ఎగరవేసేలా చాడాలని నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సూచించారు తన శాఖా పరిధిలోని అధికారులు కూడా దీన్ని పాటించడమే కాకుండా, విస్తృత ప్రచారాన్ని కలిగించి విజయవంతం చేయాలని మంత్రి రోజమ్మ పిలుపునిచ్చారు.

ప్రధానోపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం

: సిమాట్ డైరెక్టర్ మస్తానయ్య

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యమని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్మెంట్ అండ్ ట్రైనింగ్ (సిమాట్) డైరెక్టర్ మస్తానయ్య అన్నారు. శనివారం మండలంలోని రామాపురం సమీపంలో గల వెరిటాస్ సైనిక్ స్కూల్లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ 44480 స్కూళ్లలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులకు మూడు సంవత్సరాలలో నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. మొదటి బ్యాచ్ లో విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, బాపట్ల, తిరుపతి, అనంతపురం శిక్షణ కేంద్రాలలో 1450 మంది ప్రధానోపాధ్యాయులు శిక్షణ అందిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యా యులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ శిక్షణ ఎంత గానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులుగా శారద, సాయి కృష్ణ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఆనంద్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకర్, అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి.మధు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లికొండేశ్వరస్వామి సేవలో టిటిడి బోర్డు చైర్మన్ సతీమణి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి వారి సేవలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ భూమా కరుణాకర్ రెడ్డి సతీమణి రేవతి వారి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొ న్నారు.శనివారం టిటిడి బోర్డు చైర్మన్ సతీమణి రేవతి తో పాటు కుమార్తె నీహా,కోడలు మోనిష, మనవళ్ళు సమర్, ఆద్రాంత, హాఫీ,రాజేంద్ర,విజయ్,సుభాషిణి తదితర కుటుంబ సభ్యులు సురుటు పల్లి ఆలయం వద్దకు చేరుకోగానే మంగళ వాయిద్యాలు మధ్య ఆలయ ప్రధానార్చకులు కార్తికేసన్ బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తదనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,కార్యనిర్వహణఅధికారి కోటి రామచంద్రారెడ్డి టిటిడి బోర్డు చైర్మన్ సతీమణి రేవతి వారి కుటుంబ సభ్యులకు దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యులుఆనంద్,ఆలయప్రత్యేకఆహ్వానితులుబాల్రెడ్డిరాధాకృష్ణారెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

శనిభగవాన్‌కు వెండి కవచం బహూకరణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో నవగ్రహ మండపం శనీశ్వర భగవాన్కు వెండి కవచాన్ని తమిళనాడు ఊతుకోటకు చెందిన దాత దయాల్ బహూకరించారు. శని వారం నవగ్రహ మండపం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వ ర్యంలో కార్యనిర్వాణాధికారి కోటి రామచం ద్రారెడ్డికి దాత దయాల్ వెండి కవచాన్ని అందించారు .వీటి దాదాపు ఒక లక్ష రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా నవగ్రహ పూజ లో శని భగవాన్కు వెండి కవచాన్ని తొడగ డంతోపాటు ప్రత్యేకంగా అలంకరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ,భక్తులు పలువురు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర

విశాలాంధ్ర - చంద్రగిరి: దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర అని చంద్రగిరి మండల వైస్ ఎంపీపీ వెంకటరత్నం,పంచాయతి కమిటీ అధ్యక్షులు పానేటిచెంగల్రాయులు,మణియాదవ్,ఉపాధి హామి ఎపిఓ జ్యోతిలు అన్నారు. శనివారం చంద్రగిరి మండలం పనపాకం సచివాలయం వద్ద ఆజా దీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నా భూమి-నా దేశం కార్యక్రమంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం అభివృద్ధి చెందాలంటే యువత ప్రధాన పాత్రపోషించాలని అన్నారు. దేశం కోసం ఎందరో అమరవీరులు త్యాగాలను అర్పించారన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞచేశారు. దేశ అభివృద్ధి కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని వారందరినీ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి త్యాగాలను స్మరిస్తూ కార్యక్ర మం ఏర్పాటు చేసిందన్నారు. నా భూమి-నా దేశం నేలతల్లికి నమస్కారం, అమరవీరులకు వంద నం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మట్టిని తీసి దీపారాధన చేసి,జెండా వందనంచే శారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సందేశాలను చదివి వినిపించారు. అమరవీరులను స్మరించు కుంటూ మొక్కలను నాటారు. యువత పెడదారి పడ కుండా దేశ అభివృద్ధికి కృషి చేయా లన్నారు. మొక్కలు నాటడంతో పర్యావరణ పరిరక్షిం చుకోవాలన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు.ఈకార్యక్రమంలో కసాగో పాల్, అమాసనాగేశ్వరావు, గేనేనాగభూషణం, ఆవులనాథ ముని, డి. చెంగల్రాయులు, ఉపాది హామీ సిబ్బంది, రవికుమార్, జి.పద్మ,నాగేశ్వరి, పాల్గొన్నారు.

పోస్టాఫీసులో జాతీయ జెండాలు కొనుగోలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దేశ ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు బిజేపి నాయకులు పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి హెడ్ పోస్టాఫీసు ద్వారా జాతీయ జెండాలను కొనుగోలు చేశారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రధాని పిలుపు మేరకు ప్రతి ఒక్కరికి జాతీయ జెండా అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ ల ద్వారా జాతీయ జెండాలను విక్రయాలు చేపట్టారు. శ్రీకాళహస్తి హెడ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా జాతీయ జెండాలను బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తిరంగా ర్యాలీకోసం భారీగా జాతీయ జెండాలను కొనుగోలు చేశారు. అలాగే పట్టణం, పరిసర పోస్ట్ ఆఫీస్ లలో జాతీయ జెండాలు అందుబాటులో ఉండడంతో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కొక్క జాతీయ జెండాను 25 రూపాయలకే విక్రయిస్తూ ఉండడంతో అధిక మంది జెండాలను కొనుగోలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, నాయకులు పుణ్యం ఢిల్లీ కుమార్, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రూ.4కోట్లు కాదు... రూ.40వేలు ఇవ్వండి

నా చేతి గడియారం ఇచ్చేస్తా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తొట్టంబేడు: రూ. 4కోట్లు కాదు... రూ. 40వేలు ఇవ్వండి. నా చేతి గడియారం ఇచ్చేస్తానని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గడియారం గురించి విమర్శలు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే బియ్యపు మధు పై విధంగా స్పందించారు. తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం సింగిల్ విండో అధ్యక్షులుగా పోతుగుంట మణినాయుడు, డైరెక్టర్లుగా భక్తవత్సలం, కాసరం ప్రభాకర శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదవులు అనేవి నిజాయితీగా పని చేస్తూ నన్ను నమ్ముకున్న వారికే వెతుక్కుంటూ వస్తాయన్నారు. బంగారానికి ఏడు శాతం వడ్డీ ఇస్తున్న ఏకైక సంస్థ తంగేళ్లపాళెం సింగిల్ విండో అన్నారు. ఈ సింగిల్ విండో మరింత అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు. మణినాయుడు చాలా మంచి వ్యక్తి... సౌమ్యుడని కొనియాడారు. తనతో పాటు మొదట నుంచి నిజాయితీగా ఉంటూ ప్రజాసేవలో ఉన్నాడన్నారు. అందుకే ఆయనకు నేడు ఈ పదవి వెతుక్కుంటూ వచ్చిందన్నారు. ఇక తెలుగుదేశం పార్టీలో బొజ్జల సుధీర్ రెడ్డి నిజాయితీ లేని వాడని నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాడన్నారు. తాను ధరించిన వాచ్ ఖరీదు రూ.4 కోట్లు అంటూ విలేకర్ల సమక్షంలో వచ్చి అబద్దాలు మాట్లాడాడన్నారు. తన చేతి గడియారం మీడియా వారికి ఇస్తానని... రూ. 40వేలు తనకిచ్చి మిగిలిన దానిలో రూకోటి గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి పంచి పెట్టాలన్నారు. మరో రూ.2కోట్లను హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పేద ప్రజలకు అందజేయాలన్నారు. మిగిలింది ఆయనే గిఫ్ట్ గా పెట్టుకోవాలని బియ్యపు మధు సూచించారు. నోరు తెరిస్తే వచ్చి అబద్దాలు మాట్లాడతారన్నారు. ఎవరో స్క్రిప్టు రాసిస్తే చదివే సుధీర్ కు నిజమైన పేద ప్రజల బాధలు ఎక్కడ అర్థమవుతాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు, వైస్ ఎంపీపీ గెరటా రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, భాస్కర్, కొన్నలి రమేష్, ఢిల్లీ బాబు, మహబూబ్ భాషా, జీవీ నాయుడు, వజ్ల తాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.